జగనన్న పాలన చూసి ఓటేయండి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్
- కొండేపూడిలో ఎన్నికల ప్రచారం


కొండేపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్


మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

పాలకోడేరు: జగనన్న పాలన చూసి ప్రతి ఒక్కరూ తమ ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేయాలని ఉండి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు కోరారు. మంగళవారం కొండేపూడిలో ఆయన ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. కొండేపూడి నుంచి వేంద్ర, వేంద్రఅగ్రహారం, పాలకోడేరు గ్రామాల్లో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారన్నారు. కుల మత వర్గ బేధాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా నేరుగా ఇంటికే సంక్షేమ లబ్ధి అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ప్రజలకు మరింత మేలు జరగాలన్నా మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. కూటమి పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న చంద్రబాబు కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చెయ్యని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, భూపతిరాజు వంశీకృష్ణంరాజు, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు ఆదాడ లక్ష్మీతులసి, సోడదాసి నరేష్, బొక్క రాంబాబు, దెందుకూరి వెంకటరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, సర్పంచ్‌లు చింతపల్లి వెంకటనారాయణ, కడలి నాగేశ్వరి, కడలి విజయలక్ష్మి, ఇంజేటి మరియమ్మ, ఎంపీటీసీలు పాలా జ్యోతి, షేక్ పాపా సాహెబ్, కాళ్ల ఎంపీపీ పెన్మత్స శిరీష విశ్వనాథరాజు, జయరామ కృష్ణంరాజు, సాగిరాజు హరివర్మ, పెన్మత్స దుర్గాప్రసాద్‌రాజు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరికల జోష్




భీమవరంలో వైఎస్సార్ సీపీలో చేరిన నాయిబ్రాహ్మణులు, క్షత్రియులు, ముస్లింలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో భీమవరం నియోజకవర్గంలోని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో వైఎస్సార్ సీపీ బాట పడుతున్నారు. భీమవరం పట్టణం, వీరవాసరం, భీమవరం మండలాలకు చెందిన వేలాది మంది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఆకర్షితులై ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. మంగళవారం పట్టణానికి చెందిన పలుప్రాంతాల జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారందరికీ శ్రీనివాస్ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు.

వైఎస్సార్ సీపీలో చేరిన నాయీ బ్రాహ్మణులు

పట్టణానికి చెందిన సుమారు వందమందికి పైగానే నాయీ బ్రాహ్మణులు ఎమ్మెల్యే శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్‌పీలో చేరారు. జనసేన పార్టీ నాయకుడు తుంపాల శ్రీను బ్యాండ్‌మేళాలతో పట్టణంలోని క్యాంపు కార్యాలయానికి వచ్చి మహిళలు, పురుషులు వైఎస్సార్ సీపీలో చేరారు.

క్షత్రియుల చేరికలు

చిన అమిరం, పట్టణంలోని అప్పారావు తోట, నరసయ్య అగ్రహారం ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది క్షత్రియులు ఎమ్మెల్యే శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన గొట్టుముక్కల సుబ్బరాజు, భూపతి రాజు చిరంజీవిరాజు, దండు సోమరాజు, దండు వినయ్ వర్మ, పేరిచర్ల విజయరామరాజు, పాతపాటి శ్రీనివాసరాజు, భూపతి రాజు వినయ్‌వర్మ, నడింపల్లి పృథ్వీరాజ్ తదితరులకు పార్టీ కండువాలు వేసి శ్రీనివాస్ ఆహ్వానించారు.

18వ వార్డు ముస్లింల చేరికలు

పట్టణంలోని 18వ వార్డుకు చెందిన ముస్లింలు వార్డు మాజీ కౌన్సిలర్ కోడె యుగంధర్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ నజీమ్, షేక్ ఇమ్రాన్, మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ భాష, సయ్యద్ ఇమ్రాన్, మహమ్మద్ రియాజ్ ఖాన్, మహమ్మద్ షరీఫ్ , భాష తదితరులున్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహారాజు, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, పేరిచర్ల సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

18 మంది వలంటీర్ల రాజీనామా


సీసలి గ్రామంలో రాజీనామాలు చేసిన వలంటీర్లు

కాళ్ల: మండలంలోని సీసలి గ్రామానికి చెందిన 18 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. నిస్వార్థంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న తమపై ప్రతిపక్షాలు చేసిన అసత్య ఆరోపణలను నిరసిస్తూ రాజీనామా చేసినట్లు వారు చెప్పారు. ఇకనుంచి ప్రజల్లోకి వెళ్లి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు తామంతా కృషి చేస్తామని చెప్పారు. ఉండి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

14 మంది వలంటీర్ల రాజీనామా

ఆకివీడు: మండలంలో వలంటీర్ల రాజీనామా పర్వం కొనసాగుతూనే ఉంది. మంగళవారం మండలంలో 14 మంది వలంటీర్లు తమ రాజీనామా పత్రాల్ని ఎంపీడీఓ రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వలంటీర్లు మాట్లాడుతూ చంద్రబాబు కూటమిని మట్టుపెట్టేందుకు వాలంటీర్లమంతా పదవుల్ని త్యాగం చేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి విజయానికి నడుం బిగిస్తామని వారు చెప్పారు. మండలంలోని పెదకాపవరం గ్రామంలో ఇద్దరు, గుమ్ములూరులో ఒకరు, ఆకివీడు సచివాలయాల పరిధిలో 11 మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు


భీమవరం: మహిళ అదృశ్యంపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఏఎస్సై ఎం రామకృష్ణ మంగళవారం చెప్పారు. వివరాల ప్రకారం.. పట్టణంలోని 23వ వార్డు చినపేటకు చెందిన కొండే గుండమ్మ రైల్వేశాఖలో స్వీపర్‌గా పనిచేస్తోంది. ఆమె ఈనెల 21వ తేదీన ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీనితో ఆమె సోదరుడు ఊబా దేవదాసు కుటుంబసభ్యులు పరిసర ప్రాంతాల్లో వెదికినా ఆచూకీ లభ్యం కాలేదు. గుండమ్మకు మతిస్థిమితం లేకపోవడంతో ఇంటినుంచి వెళ్లిపోయిందని దేవదాసు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రామకృష్ణ చెప్పారు.

దళితులు, దళిత క్రైస్తవులంతా వైఎస్సార్ సీపీ వెంటే


వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటిస్తున్న దళిత క్రైస్తవులు

భీమవరం: దళితులు, దళిత క్రైస్తవులంతా వైఎస్సార్ సీపీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ఉంటామని భీమవరం పట్టణ దళిత జేఏసీ తీర్మానించింది. మంగళవారం పట్టణంలోని వీరమ్మపార్క్ వద్దగల అంబేద్కర్ భవనంలో జరిగిన సమావేశంలో దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్ మాట్లాడుతూ జగన్‌ను రెండవసారి ముఖ్యమంత్రిని చేయడానికి దళితులంతా మే 13న జరిగే ఎన్నికల్లో భీమవరం ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్, నరసాపురం పార్లమెంట్ సభ్యురాలు గూడూరి ఉమాబాల గెలుపుకోసం పనిచేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పేదలకు ఇంగ్లీషు విద్యనందించిన మహావ్యక్తి జగన్ అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాలపర్తి జోనా, జంగం మాణిక్యాలరావు, బలే ఏసుబాబు, వస్త్రాల రవి, పట్టెం శుభాకర్, గెడ్డం జార్జ్, గొల్లా రాజ్‌కుమార్, ఆలమూరి బాబ్జి, జీడీ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మీ కలల సాకారమే జగనన్న లక్ష్యం


ధర్మాపుర అగ్రహారంలో ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ జామి హైమావతి


దొడ్డనపూడిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఆకివీడు: పేదోడి కలలను సాకారం చేస్తున్న సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత అందరిపైనా ఉందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి చెప్పారు. స్థానిక నగర పంచాయతీలోని ధర్మాపుర అగ్రహారంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి ఆమె ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద పిల్లల చదువుకు, పేదల ఆరోగ్యానికి, ఆర్థికాభివృద్ధి గత 58 నెలలుగా జగన్ ప్రభుత్వం లక్షల కోట్లు వెచ్చించిందన్నారు. ప్రజలకు ఇంకా మంచి జరగాలంటే ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఉండి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజు, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక 14వ వార్డులో కౌన్సిలర్ గేదల అప్పారావు, ముస్లిం వీధిలో కోఆప్షన్ సభ్యుడు ఎండీ.జక్కీ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్‌కుమార్, కౌన్సిలర్ కటికతల జాన్ వెస్లీ, నాయకులు కుంచాడ బాబ్జీ, ఊడిగ శ్రీనివాస్, పెరికల గంగయ్య, ఎస్కే. మాబూ, వాడపల్లి మోహన్, వీరూ, పలువురు ముస్లిం నాయకులు, రాజీనామా చేసిన వలంటీర్లు పాల్గొన్నారు.

పీవీఎల్ గెలుపే లక్ష్యం...

కాళ్ల: ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు గెలుపే తమ లక్ష్యమని ఆ పార్టీ దొడ్డనపూడి నాయకులు తెలిపారు. మంగళవారం గ్రామంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహరాజును, ఎంపీగా గూడూరి ఉమా బాలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుండా సాయి, ఎంపీటీసీ ఇర్రింకి జగన్, దేవి వరప్రసాద్, శ్రీకాంత్ కొల్లి చిన్న పేరయ్య, తెనాలి విజయ్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

7 నామినేషన్ల దాఖలు


ఉండిలో మరోసెట్ నామినేషన్ వేస్తున్న పీవీఎల్

ఉండి: ఉండి అసెంబ్లీ నియోకవర్గానికి మంగళవారం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి సీవీ ప్రవీణ్ ఆదిత్య తెలిపారు. వైఎస్సార్ సీపీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు మరో రెండు సెట్ల నామినేసన్ దాఖలు చేయగా, ఆయన సోదరుడు పీ గోపాల కృష్ణంరాజు కూడా డమ్మీగా మరో రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వేగేశ్న గోపాలకృష్ణంరాజు, ఆయనకు డమ్మీగా వేగేశ్న వెంకటరామరాజు నామినేషన్‌లు దాఖలు చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు టీడీపీ రెబల్, స్వతంత్ర అభ్యర్థిగా ఒకసెట్టు నామినేషన్ దాఖలు చేశారు.

ఘనంగా సీతారాముల కల్యాణం


సీతారాముల కల్యాణంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం రెండో పట్టణానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ పళ్ల ఏసుబాబు కుమార్తె లక్ష్మీశృతి దంపతులచే మంగళవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈకార్యక్రమంలో నర్సాపురం వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమా బాల పాల్గొన్నారు. ఆమె సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల అశీస్సులు ప్రజలందరికి ఉండాలని కోరుకుంటున్నాని తెలిపారు. కార్యక్రమంలో పళ్ల ఏసుబాబు దంపతులు, పళ్ల తారకరామా, కట్టా రవి పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవార్ల జాతర

వీరవాసరం: మత్స్యపురిలో పెన్నమ్మ, వెంకమ్మ, మారెమ్మ మహా లక్ష్మమ్మ పోలేరమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గరగ నృత్యాలతో బాణాసంచా కాల్పులు మధ్య అమ్మవార్ల గ్రామోత్సవం అత్యంత కన్నుల పండుగ చేపట్టారు. అమ్మవార్ల జాతర జాతర మహోత్సవ వేడుకలు ఈనెల 29వ తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నేటినుంచి వేసవి సెలవులు

భీమవరం అర్బన్: ఈనెల 24 బుధవారం నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి వేంద్ర వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. వేసవి తాపం ఎక్కువగా ఉన్నందు వల్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభమవుతాయని తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

వీరవాసరం: రాయకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మంగళవారం గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ డివిజన్‌లో ద్వితీయ స్థానం, మండలంలో ప్రథమ స్థానం సాధించిన జక్కంచెట్ల రిబ్కాను ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 500 మార్కులు సాధించిన విద్యార్థులు అందరిని ప్రత్యేకంగా సత్కరించి, బహుమతులు అందజేశారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి

భీమవరం: విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు సాగడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని ఇటీవల సివిల్స్‌లో జాతీయ స్థాయిలో 833 వ ర్యాంక్ సాధించిన కొయ్యే చిట్టిరాజు అన్నారు. సివిల్స్ ర్యాంకు సాధించిన చిట్టిరాజును మంగళవారం భీమవరం డీఎన్నార్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకటనర్సింహరాజు, గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు) మాట్లాడుతూ విద్యార్థులు చిట్టిరాజును ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

భీమవరం: భీమవరం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రతినెలా నిర్వహించే సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఇందిరమ్మ కాలనీలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మానవత మండల శాఖ కార్యదర్శి కార్మూరి నర్సింహమూర్తి (బాబు), డైరెక్టర్ ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ అల్లు శ్రీనివాస్ సూచనలతో మూడు పేదకుటుంబాలకు నిత్యవసర సరుకులు, బియ్యం అందజేసినట్లు తెలిపారు. సంస్థ సభ్యులు ఇందుకూరి శివాజీ వర్మ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు పీవీఎల్ ఎన్నికల ప్రచారం

ఉండి: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అర్తమూరు, కలసిపూడి గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కె ఆంజనేయరాజు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

కాళ్ల: ఉండి సబ్ స్టేషన్ 220 కేవీ పరిధిలో వార్షిక మరమ్మతుల నిమిత్తం బుధవారం ఉదయం 6.30 నుంచి 9.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ మంగళవారం తెలిపారు. ఈమేరకు కాళ్ల, ఉండి, ఆకివీడు మండలాల్లో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందన్నారు.

రికవరీ ఆఫీసర్ కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
(ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం)
గ్రౌండ్‌ఫ్లోర్ & 1వ అంతస్తు, 31-31-21, నారాయణ భవన్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020

ఫారం-16
(ఆదాయ పన్ను చట్టం, 1961 నందు రెండవ షెడ్యూల్‌లోని రూల్ నం.48 చూడండి)

స్థిరాస్తి జప్తు ఉత్తర్వు

R.P. No.972 of 2017 in OA No.683 of 2015

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, జువ్వలపాలెం రోడ్డు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా
వర్సెస్
శ్రీ కొప్పర్తి సత్యనారాయణ

To:
(CD-1) శ్రీ కొప్పర్తి సత్యనారాయణ, తండ్రి శ్రీ సత్యనారాయణ, డోర్ నం.1-615/1, గొల్లవానితిప్ప గ్రామం, భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

గౌరవ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే జారీచేయబడిన OA No.683/2015లో 13.07.2017 తేదీ గల రికవరీ సర్టిఫికెట్‌కు సంబంధించి మీరు చెల్లించవలసిన మొత్తం రూ.11,22,364/- మరియు 28.09.2015 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు కూడా చెల్లించడంలో పైన తెలిపిన సర్టిఫికెట్ డెటార్ అయిన మీరు విఫలమయ్యారు మరియు అది సర్టిఫికెట్ డెటార్ నుండి రికవరీ చేయడానికి దిగువ సంతకందారుకు పంపబడింది.

పైన తెలిపిన సర్టిఫికెట్ డెటార్లు అయిన మీకు ఆదేశించడమేమనగా, దిగువ సంతకందారు తదుపరి ఉత్తర్వు వచ్చేంతవరకు దిగువ పేర్కొన్న ఆస్తులను ఏ రూపంలోనూ బదిలీచేయడం లేదా ఛార్జ్ వేయడం నుండి మీరు ఐదుమూలంగా నిషేధించబడ్డారు మరియు నిరోధించబడ్డారు మరియు వ్యక్తులందరూ ఆస్తి బదిలీ లేదా ఛార్జ్ క్రింద ఏదేని ప్రయోజనం పొందడం నుండి ఐదుమూలంగా నిషేధించబడ్డారు.

ఆస్తి పెద్యూలు

శ్రీమతి అప్పన వరలక్ష్మి, భర్త హనుమంతరావు నుండి పొందియున్న పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, రాయలం గ్రామం మరియు గ్రామపంచాయతీ, RS No.76/2 క్రింద కవర్ చేయబడిన 501.60 చ.అ. బిల్డప్ ఏరియాతో 99.24 చ.గజాల విస్తీర్ణంలోని ప్లాట్ నం.22, రాయలం గ్రామపంచాయతీలోని ప్లాన్ నం.BLR 18/2011-12 తేది. 20-11-2011 ప్రకారం అభివృద్ధి చేయబడిన జిల్లా దిగువ తెలిపిన విధంగా 2 భాగాలుగా పక్కపక్కనే ఉన్నాయి.

ఐటం నం.(ఏ): RS No.76/2 క్రింద కవర్ చేయబడిన ఎ.2.99 సెంట్ల మొత్తంలో పశ్చిమం వైపున ఎ.1.50 సెంట్ల మొత్తంలో తూర్పు వైపున ఎ.1.00 సెంట్ల మొత్తంలో పశ్చిమం వైపున ఎ.0.50 సెంట్ల మొత్తంలో ప్లాట్ నం.22 క్రింద 242.15 చ.గజాల మొత్తంలో 83.47 చ.గజాలు లేదా 69.78 చ.మీటర్ల విస్తీర్ణం మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.23, దక్షిణం: మోటుపల్లి కుటుంబంచే విక్రయించిన స్థలం, పశ్చిమం: ప్లాట్ నం.21 స్థలం, ఉత్తరం: M.V. సుబ్బారావు స్థలం కొంత విస్తీర్ణం మరియు రెండవ లాట్ క్రింద స్థలం కొంత విస్తీర్ణం.

ఐటం నం.(బి): 15.77 చ.గజాలు లేదా 13.18 చ.మీటర్ల విస్తీర్ణం గల స్థలం మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.23 స్థలం, దక్షిణం: 1వ ప్లాట్ క్రింద స్థలం, పశ్చిమం: M.V. సుబ్బారావు స్థలం, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి.

(నాచే స్వయంగా మరియు విశాఖపట్నం వద్ద ఈ ట్రిబ్యునల్ సీల్‌తో 10 ఏప్రిల్, 2024న ఇవ్వబడింది)

(B.N.S.V.S.K. బంగార్రాజు) రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.

భీమవరం డివిజన్
90102 23729
Office mail : tpgadvt@gmail.com

